జగిత్యాల: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు

కొడిమ్యాల: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా వేడుకలు
- బీఆర్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

జగిత్యాల, ఏప్రిల్ 27: జిల్లా వ్యాప్తంగా శనివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కాగా, పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారని, వారి ఆత్మకు నిజమైన నివాళులు అందించామన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా సభ్యుడు రాంచందర్ రావు, బీఆర్ఎస్ బీర్పూర్ మండలాధ్యక్షుడు నారపాక రమేశ్, కౌన్సిలర్ శ్రీలత-రాంమోహన్ రావు, నాయకులు ఆనంద్ రావు, సమిండ్ల శ్రీనివాస్, శ్రీరాం భిక్షపతి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: పార్టీ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ధర్మపురి, ఏప్రిల్ 27: పార్టీ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ధర్మపురి, ఏప్రిల్ 27: ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని డీసీఎమ్మెస్ చైర్మన్ డా. ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు మొగిలి శేఖర్, ఆకుల రాజేశ్, నాయకులు వొడ్నాల మల్లేశం, అనంతుల లక్ష్మణ్, చిలివేరి శ్యాంసుందర్, ఆసిఫ్, శేఖర్, చుక్క రవి, బాలరాజు, విజయ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఏప్రిల్ 27: మండల కేంద్రంతో పాటు హిమ్మత్‌రావుపేట, రామ్ సాగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశ్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, నాయకులు కొత్తూరి స్వామి, ఆకునూరి మల్లయ్య, నీలగిరి విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: రాయపట్నంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి: నందగిరిలో..

కొప్పలకు మద్దతుగా ప్రచారం

ధర్మపురి, ఏప్రిల్ 27: మండలంలోని రాయపట్నం గ్రామంలో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శనివారం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ధర్మపురి ఎమ్మెల్యేగా కొప్పుల ఈశ్వర్ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, రైతు నాయకుడు సొళ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొగిలి శేఖర్, మాజీ సర్పంచ్ ఈర్ల చిన్నక్క-మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, ఏప్రిల్ 27: పెగడపల్లి మండలం నందగిరి, రాంబద్రునిపల్లి గ్రామాల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేసి కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, కార్యదర్శి బండి వెంకన్న, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, కోరుకంటి రాజేశ్వర్‌రావు, మాల రవి, నాగుల రాజశేఖర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మేడిపల్లి, ఏప్రిల్ 27: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ మాధవి కోరారు. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో శనివారం ఆమె జడ్పీ మాజీ అధ్యక్షురాలు తుల ఉమతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు దంపతులు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు మిట్టపెల్లి భూమారెడ్డి, ఈర్నాల సంపత్‌కుమార్, నారాయణగౌడ్, తిరుపతి, ప్రణయ్‌రెడ్డి, మధు, జలంధర్ గౌడ్, రాజేందర్, దీపక్, రాములు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

'అనధికారిక' సర్వేయర్లు!

- ప్రోత్సహిస్తున్న కొందరు తహసీల్దార్లు
- కలెక్టర్ ఆదేశాలు భేఖాతరు
- పదకొండు మండలాల్లో పోస్టులు ఖాళీ

మెట్‌పల్లి, ఏప్రిల్ 27: సర్వే, భూ రికార్డుల శాఖలో మండల స్థాయిలో సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉంది. ఇదే అదునుగా లైసెన్స్‌డ్ ప్రైవేట్ సర్వేయర్లు కొందరు అనధికారిక సర్వేయర్లుగా కొనసాగుతున్నారు. కొందరు తహసీల్దార్లు ఈ ప్రైవేట్ లైసెన్స్‌డ్ సర్వేయర్లను ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం. నాలుగు నెలల క్రితం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న సర్వేయర్లను తొలగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా అవి భేఖాతరు అవుతున్నాయి. జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఉండగా, 9 మండలాల్లో మాత్రమే పూర్తి స్థాయి సర్వేయర్లు ఉన్నాయి. మిగతా 11 మండలాల్లో సర్వేయర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మండల స్థాయిలో సర్వేయర్ పోస్టుల భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. భూసేకరణ, వ్యక్తిగత వ్యవసాయ, వ్యవసాయేతర భూకొలతలకు సంబంధించి భూ సర్వే కోసం 2018లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నెలకు రూ. 12 వేల చొప్పున వేతనం కింద పూర్తి స్థాయి సర్వేయర్ లేని మండలాల్లో నియమించారు. అయితే, వీరి నియామకాన్ని రద్దు చేస్తూ గత డిసెంబర్ ఒకటిన కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశాలు జారీ చేశారు. కానీ, ఆ ఆదేశాలు పలు మండలాల్లో అమలు కావడం లేదు. ఇప్పటికీ కొందరు సర్వేయర్లుగా కొనసాగుతున్నారు. భూకొలతల కోసం వచ్చే దరఖాస్తుల పరిష్కారం పేరిట తొలగించిన సర్వేయర్లతో కొందరు తహసీల్దార్లు పనులు చేయిస్తున్నారు. సదరు తహసీల్దార్ల చలువతో తామే మండల సర్వేయర్లుగా వ్యవహరిస్తున్నారు. భూ కొలతల పేరిట దరఖాస్తుదారు లేదా రైతు నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ వ్యవహారం గతకొంత కాలంగా పలు మండలాల్లో కొనసాగుతున్నది. నిజానికి తొలగించిన సర్వేయర్‌తో భూ కొలతలు చేయించడం, కొలత పూర్తయిన తర్వాత ఇచ్చే పంచనామా పత్రం ఆ భూమికి సంబంధించి ఏదైనా వివాదం తలెత్తి కోర్టుకెక్కితే చెల్లుతుందా? అన్నది ప్రశ్నార్థకం. ఈ ప్రైవేట్ సర్వేయర్లను భూ కొలతలకు మామూళ్ల కోసం ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు కూడా పలుచోట్ల వెల్లువెత్తుతున్నాయి. భూ కొలతలతో దరఖాస్తుదారు నుంచి వచ్చిన దాంట్లో నుంచి కొంత వాటా తనకు కొలతలకు అనుమతిచ్చిన తహసీల్దార్‌కు లైసెన్స్‌డ్ సర్వేయర్ ముట్టజెప్పుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ తతంగం గత కొంత కాలంగా జిల్లాలోని పలు మండలాల్లో కొనసాగుతున్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల స్థాయిలో ఖాళీగా ఉన్న ల్యాండ్ సర్వేయర్ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. కాగా, ఈ విషయమై జిల్లా సర్వే అధికారి వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా జిల్లాలో 9 మండలాల్లో మాత్రమే పూర్తి స్థాయి సర్వేయర్లు ఉన్నట్లు తెలిపారు. గతంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసిన ప్రైవేట్ లైసెన్స్‌డ్ సర్వేయర్లను గత డిసెంబర్‌లో తొలగించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి, వెల్గటూర్, బీర్‌పూర్, కోరుట్ల, మెట్‌పల్లి మండలాల్లో మాత్రమే రెగ్యులర్ సర్వేయర్లు పని చేస్తున్నట్లు వెల్లడించారు. తొలగించిన ఔట్‌సోర్సింగ్ సర్వేయర్లతో భూమి కొలతలు అధికారికంగా చేయించరాదని, ఒక వేళ చేసినా వారు ఇచ్చే పంచనామా పత్రం అధికారికంగా చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు.

విద్యార్థులకు అభినందన

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 27: అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో జగ్గసాగర్, బండలింగాపూర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జగ్గసాగర్ జడ్పీహెచ్ఎస్ నుంచి అండర్-16 విభాగంలో శివకుమార్, వైష్ణవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ శ్రీలత తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు. బండలింగాపూర్ జడ్పీహెచ్ఎస్ నుంచి అండర్-16లో ఐశ్వర్య , అవినాష్ , అండర్-14లో ప్రసన్న, వైశాలి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ కార్తీక్ తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం జితేందర్, ఉపాధ్యాయులు అభినందించారు. కాగా, ఆదివారం సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All
NAME CHANGE
★Salendri Anil S/o Mallesham H.No. 1-7-8, Ananthapally, Chandurthi Mandal, Rajanna Sircilla my surname was changed as Salendra Anil S/o Mallesham.
NTK-311294
NAME CHANGE
★Bojja Gattu Jyothi W/o Gattu Mohan H.No. 3-37, Ashireddypally, Chandurthi, Rajanna Sircilla Dist. My Name was changed as Gattu Jyothi, W/o Gattu Mohan
NTK-311292
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలి

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ ఎన్నారై ప్రతినిధులు

కోరుట్ల, ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించుకోవాలని పార్టీ ఎన్నారై బహ్రాయిన్ శాఖ ప్రతినిధులు పిలుపునిచ్చారు. బహ్రాయిన్‌లోని అండాలస్ గార్డెన్‌లో శనివారం ఎన్నారై శాఖ అధ్యక్షుడు రాధారపు సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణ భవన్ నుంచి పోరుయాత్రకు బయలు దేరిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదన్నారు. బీజేపీ మతం పేరుతో యువతను రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నదన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలపై పోరాడే బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి పుప్పాల బద్రి, అన్నారం సుమన్, కార్యదర్శులు చెన్నమనేని రాజేందర్, బొలిశెట్టి ప్రమోద్, చిలుకూరి రాజలింగం, మారుపాక దేవయ్య, తిప్పారవేణి శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, రాజేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, స్వామి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోండ్ర మల్లారెడ్డికి నివాళి

సారంగాపూర్, ఏప్రిల్ 27: జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కోండ్ర మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల నాయకులు కొనియాడారు. మండల కేంద్రంలో శనివారం కోండ్ర మల్లారెడ్డి వర్ధంతి నిర్వహించారు. మల్లారెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోండ్ర రాంచందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు నారవేని గంగాధర్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొల్వాయిలో 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

సారంగాపూర్, ఏప్రిల్ 27: బీర్‌పూర్ మండలం కొల్వాయిలో శనివారం 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో 43 డిగ్రీలు నమోదు కావడంతో ప్రజలు ఉదయం, సాయంత్రమే పనుల కోసం బయటకు వస్తున్నారు.

ఆత్మీయ సత్కారం

తిరుపతిరెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

మారుతీనగర్, ఏప్రిల్ 27: పట్టణంలోని విశాల సహకార సంఘం అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతిరెడ్డికి శనివారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్, నాయకులు అశోక్, సత్యనారాయణ, శ్రీకాంత్, నారాయణ, ప్రతాప్, సురేశ్, అంజయ్య తదితరులున్నారు.

చింతచెట్టుపై నుంచి పడి వృద్ధుడు మృతి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 27: కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఏకీన్‌పూర్ గ్రామానికి చెందిన శనిగారపు చిన్నరాజు(60) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం గ్రామ శివారులో చింత చెట్టుపై చింతకాయ కొడుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. చిన్నరాజు బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రెండిళ్లలో చోరీ

జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 27: పట్టణంలో శుక్రవారం రాత్రి రెండిళ్లలో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన శేఖర్‌రెడ్డి ఇంటికి తాళం వేసి వేరే ఊరికి వెళ్లాడు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపల సామగ్రిని చిందరవందరగా పడేశారు. అలాగే, సమీపంలోని గోపి అనే వ్యక్తి ఇంట్లో సైతం చోరీ చేశారు. జగిత్యాల టౌన్ ఎస్ఐ నరేశ్ వెళ్లి ఇండ్ల యజమానుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. శేఖర్‌రెడ్డి ఇంట్లో రూ. 50వేలు, గోపి ఇంట్లో రూ. 11 వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు. క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలు సేకరించారు.

పోలీసుల అదుపులో దొంగ

రెండిళ్లలో చోరికి పాల్పడిన దొంగల్లో ఒకరిని పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. చోరీ జరిగిన ఇండ్లలో క్లూస్ టీం సేకరించిన ఫింగర్ ప్రింట్లను పాత నేరస్తులకు సంబంధించిన ఫింగర్ ప్రింట్లతో పోల్చి చూడగా, జగిత్యాలకు చెందిన పాత దొంగ వేలిముద్రలతో మ్యాచ్ కావడంతో సదరు వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి రూ. 50 వేల నగదు రికవరీ చేసినట్లు తెలిసింది.

పీహెచ్‌సీ తనిఖీ

పీహెచ్‌సీలో మందులను పరిశీలిస్తున్న వైద్యాధికారి శ్రీధర్

పెగడపల్లి, ఏప్రిల్ 27: మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ శనివారం తనిఖీ చేశారు. దవాఖానలో రికార్డులు, మందులు, ఓపీ సేవలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలన్నారు. వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా వైద్య సిబ్బంది సలహాలు, సూచనలు చేయాలన్నారు. వైద్యాధికారులు నరేశ్, రమ, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది రవికిరణ్, శ్రీనివాస్, అంజియాదవ్, శేఖర్, జయశీల, చిలుకమ్మ పాల్గొన్నారు.

ఘనంగా 'మాస్ట్రో' దశాబ్ది ఉత్సవాలు

జ్యోతిప్రజ్వలన చేస్తున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నిర్వాహకులు

కథలాపూర్, ఏప్రిల్ 27: మండల కేంద్రంలోని మాస్ట్రో హైస్కూల్‌లో శుక్రవారం రాత్రి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి విద్య నందించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్, డైరెక్టర్లు రాజేందర్, సురేందర్, ఆనంద్, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలి

చిగురుమామిడి, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

పుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు

కోరుట్ల, ఏప్రిల్ 27: పట్టణంలో జాతీయ రహదారికి ఇరువైపులా మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్ పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ బట్టు తిరుపతి శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పుట్‌పాత్‌లపై అక్రమ కట్టడాలను వ్యాపారులు స్వచ్ఛందంగా తొలగించాలని సూచించారు.

జిల్లా ఓటర్లు 7,12,710

జగిత్యాల, ఏప్రిల్ 27: జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 7,12,710 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యాస్మిన్‌బాషా తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో పురుషులు 1,16,382, మహిళలు 1,28,863 మంది ఉండగా, థర్డ్‌జెండర్ ముగ్గురు ఉన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో పురుషులు 1,13,392, మహిళలు 1,23,259, థర్డ్‌జెండర్ 24 మంది ఉన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పురుషులు 1,12,442, మహిళలు 1,18,388, ఆరుగురు థర్డ్‌జెండర్లు ఉన్నారు.

సభ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

మెట్‌పల్లి/కోరుట్ల, ఏప్రిల్ 27: పట్టణ శివారులోని పెద్దగుండు సమీపంలో మే ఒకటిన నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ స్థలాన్ని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా సభా స్థలం వద్ద ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. రూట్ మ్యాప్‌ను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఇక్కడ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, కోరుట్ల, మెట్‌పల్లి సీఐలు, ఎస్ఐలు, ఉన్నారు.

కారు ఢీకొని జింక మృతి

కథలాపూర్, ఏప్రిల్ 27: మండలంలోని దుంపేట శివారులో శనివారం ఓ జింక రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టడంతో మృతిచెందింది. కోరుట్ల-వేములవాడ రూట్‌లో శనివారం ఉదయం కథలాపూర్ మండలం దుంపేట శివారులోని వరదకాలువ వద్ద జింక రోడ్డు దాటుతున్నది. అదే సమయంలో కోరుట్ల నుంచి వేములవాడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలు కావడంతో మృతిచెందినట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. ఘటనా స్థలాన్ని పోలీసులు, అటవీశాఖ అధికారులు పరిశీలించి వివరాలు సేకరించారు. కథలాపూర్ పశు వైద్యశాలలో జింక కళేబరానికి పశు వైద్యాధికారి దివ్యశ్రీ పోస్టుమార్టం నిర్వహించారు. తలకు తీవ్రగాయాలు కావడంతో మృతిచెందినట్లు పశువైద్యాధికారి దివ్యశ్రీ పేర్కొన్నారు.

పాలిసెట్ దరఖాస్తుకు నేడే ఆఖరు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 27: పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2024 దరఖాస్తు గడువు అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 28తో ముగియనున్నదని కరీంనగర్ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.100తో ఈ నెల 30వ తేదీ వరకు, రూ. 300తో మే 20వ తేదీ వరకు అప్లయ్ చేసుకోవచ్చన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల, ఏప్రిల్ 27: జగిత్యాల కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్ తండ్రి అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

రాయికల్, ఏప్రిల్ 27: మండల కేంద్రంలో పాత్రికేయుడు శ్రీకర్ తల్లి ఉమ శనివారం మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ స్వప్న-వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ దొంతి నాగరాజు, మండల కో ఆప్షన్ సభ్యుడు ముకీద్, నాయకులు ఎలిగేటి అనిల్, అచ్యుత్ రావు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

మతం పేరిట ఓట్ల రాజకీయం

- కొడిమ్యాల మండలానికి ఎన్ని నిధులు తెచ్చావో బహిరంగ చర్చకు సిద్ధమా
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

కొడిమ్యాల/మేడిపల్లి/కథలాపూర్, ఏప్రిల్ 27: ఎంపీ బండి సంజయ్ మతం పేరిట ఓట్ల రాజకీయం చేస్తున్నాడని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు